759) శ్రీ

ప॥ తగిలన మునులే యాతని గందురంటా। మగువ యెవ్వరితోడ మాటాడదిపుడు॥

చ॥ అతుల నిరాహారులాతనికి బ్రియులంటా। అతివ నిన్నటినుండి యారగించదు।
తతి నడపులనుండే తపసులే యతనికి। హితులంటా వనములో నెడయ దీ తరుణి॥

చ॥ తలకొన్న యతనిపై తలపే పరమంటా। చెలియ చెక్కిటనున్న చెయి దియ్యదు।
వలనైన యాతడు దేవతల కొడయడంటా। కలికి రేయిబగలు కనుముయ్యదిపుడు॥

చ॥ అడరిజలములోన నతడుండునంటా। వడియు జెమట దుడువదు మేనను।
కడు మంచియతడు వేంకటగిరి విభుడంటా। పడతి యాతనినె గుబ్బలనొత్తినిపుడు॥